TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక


MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 256 | గురువారం , మే 22 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



## మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయింది
## రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో సీఎం రేవంత్

### దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ



మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు.
బుధవారం (మే 21) రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు సీఎం రేవంత్. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 2లో

- రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడం వంటి ఘనతలు రాజీవ్ గాంధీకి సొంతమని కొనియాడారు.
- 1971 పాకిస్తాన్ యుద్ధంలో ఇందిరా గాంధీ చూపిన తెగువను ప్రస్తావించారు. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి శాశ్వత గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు.
- ఇందిరా గాంధీకి ఉన్న తెగువ మోడీకి లేదని పోల్చారు.
- తీవ్రవాదంపై పోరాటం: తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని అన్నారు.
- పహల్గాం దాడి తర్వాత కేంద్రానికి అండగా నిలిచామని, క్యాండిల్ ర్యాలీలు నిర్వహించామని తెలిపారు.
- కిషన్ రెడ్డిపై విమర్శలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.

## అరేబియన్ సముద్రంలో వాయుగుండం

### తెలంగాణలో రాబోయే 5 రోజులు వర్షాలు



2లో

### మంత్రి ఉత్తమ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

కోదాడ: తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలనకు హైదరాబాద్ నుంచి ఆయన బయల్దేరారు. ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం రావడంతో మేళ్లచెరువులో దిగాల్సిన హెలికాప్టర్.. కోదాడలోనే అత్యవసరంగా ల్యాండ్ అయింది. వాతావరణం అనుకూలించకపోవడంతో కోదాడలో దిగినట్లు మంత్రి సిబ్బంది తెలిపారు. అనంతరం రోడ్డుమార్గంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్‌కు బయల్దేరివెళ్లారు.



## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి



ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు(70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. మిగతా 2లో

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా షోకాజ్ నోటీసులు ఇచ్చారు.



హైదరాబాద్: తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా షోకాజ్ నోటీసులు ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా గాంధీ భవన్‌లోనే ధర్నా చేసినందుకు చర్యలు తీసుకున్నారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.
అసలేం జరిగిందంటే..
పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల సునీతారావు ఆధ్వర్యంలో మహిళా నేతలు గాంధీభవన్‌లోని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఛాంబర్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళా కాంగ్రెస్ తీవ్రంగా శ్రమించిందని.. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల విషయంలో మహిళా కాంగ్రెస్‌కు అన్యాయం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఎన్నిసార్లు కలిసినా ముఖ్యమంత్రిని కలవండి అని చెబుతున్నారని తెలిపారు.

### కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే
## కేసీఆర్‌కు నోటీసులు: కేటీఆర్



మిగతా 2లో

- భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందించారు.
- ఎన్ని నోటీసులు ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని, చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని అన్నారు.
- కాంగ్రెస్, భాజపా ఉమ్మడి నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు.
- ప్రజా సమస్యలు గాలికొదిలేసి ఇలాంటి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం..
## ముగ్గురి దుర్మరణం

హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది.



2లో




2లో

: మోదీ సర్కార్ ఇటీవలి కాలంలో పన్ను చెల్లింపుదారులకు సరళమైన, అనుకూలమైన పద్ధతులను అందుబాటులోకి తీసుకొస్తోంది. దీని ద్వారా తలెత్తే సమస్యల పరిష్కారం, నివారణకు ఇకపై టాక్స్ పేయర్స్‌కి అవకాశం కల్పించాలని వారు భావిస్తున్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
గురువారం , మే 22 ,2025

# సంపాదకీయం

## సమతా భావం సాకారమయ్యేదెన్నడు

'మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది' అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జిఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అర్హుడు. తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడుగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు.

'భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి' అని బాబాసాహెబ్ అంబేడ్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్‌ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. 'మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను' అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు?

అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేద్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్‌ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం 'రూల్ ఆఫ్ లా' కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు.

దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేఐలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం 'నారెటివ్స్ ఆఫ్ బెంచ్  ఎ జడ్జి స్పీక్స్' అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది.

న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ 'ప్రజల న్యాయమూర్తి' అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలనే దీర్ఘకాలిక దృష్టితో జస్టిస్ రమణ పనిచేశారని, తాను ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తానని జస్టిస్ గవాయి చెప్పడం గమనార్హం. జస్టిస్ రమణ హయాంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు చెందిన 9మంది న్యాయమూర్తులను నియమించారని, తొలిసారి సుప్రీంలో మూడోవంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించారని ఆయన గుర్తు చేశారు. నిజానికి జస్టిస్ రమణ కొలీజియంలో ఉన్నప్పుడే ఇద్దరు సీనియర్లను కాదని జస్టిస్ గవాయిను సుప్రీంకోర్టుకు నియమించారు. లేకపోతే ఆయన సీజేఐ అయి ఉండేవారే కాదు. అదే విధంగా జస్టిస్ నాగరత్న వచ్చే ఏడాది భారత తొలి సీజేఐ అవుతున్నారంటే జస్టిస్ రమణ నేతృత్వంలోని కొలీజియం ఆమెను సుప్రీంకోర్టుకు ఎంపిక చేయడమే కారణం. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కూడా ఆయన తీవ్రంగా ప్రయత్నించారు. ఈ విషయాలను జస్టిస్ గవాయి స్వయంగా వెల్లడించారు.

జస్టిస్ రమణతో పాటు పలు బెంచ్‌ల్లో ఉన్న జస్టిస్ గవాయి బహుశా ఆయన సీజేఐగా అయ్యే క్రమంలో ఎదుర్కొన్న సమస్యల్ని గ్రహించే ఉంటారు. బెంచ్‌లో చేరినప్పటి నుంచీ ఉన్నత స్థానానికి వచ్చేవరకూ తానెన్నో కుట్రపూరితమైన పరీక్షలకు గురయ్యానని, తాను, తన కుటుంబం మౌనంగా ఎంతో వేదనకు గురయ్యామని జస్టిస్ రమణ స్వయంగా వెల్లడించారు. వీడ్కోలు సందర్భంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఆయన పుస్తకంలో కూడా చోటు చేసుకున్నాయి. ఏమిటా కుట్రలు? జస్టిస్ రమణ స్వయంగా వెల్లడిస్తే కాని అవి దేశానికి తెలిసే అవకాశాలు లేవు. నిజానికి న్యాయమూర్తులు, సీజేఐలు తమ హయాంలో ఎదురైన వ్యక్తిగత అనుభవాలు, ఒత్తిళ్ల గురించి చెప్పుకున్నప్పుడే భారతదేశంలో న్యాయవ్యవస్థ ఏ మార్గంలో పయనిస్తుందో అర్థమవుతుంది.

'ప్రభుత్వ అధికారాల్ని, చర్యల్ని న్యాయవ్యవస్థ సమీక్షించాలంటే అందుకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి. న్యాయవ్యవస్థను ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ చట్టసభలు, ప్రభుత్వాలు నియంత్రించలేవు. అలా జరిగితే రూల్ ఆఫ్ లా అనేది భ్రమే అవుతుంది. మనం రూల్ ఆఫ్ లాను గౌరవించే సమాజాన్ని సృష్టించాలి' అని జస్టిస్ రమణ తన పుస్తకంలోని ఒక ప్రసంగ వ్యాసంలో అన్నారు. 'న్యాయానికి అధికారంలో ఉన్నవారు కూడా లొంగి ఉండాల్సిందే' అని అరిస్టాటిల్ అన్న వ్యాఖ్యలను గుర్తు చేశారు. అసలు అలా అనాల్సిన అవసరం ఎందుకు ఏర్పడింది?

'మీ విధేయత రాజ్యాంగానికి, రూల్ ఆఫ్ లా కే కాని, ఏ వ్యక్తికీ కాదు. రాజకీయాధికారం ఉన్నవారు కాలంతో పాటు మారుతూనే ఉంటారని, కాని ఒక వ్యవస్థగా మీరు శాశ్వతంగా ఉంటారు. అందుకే ఎవరికీ లొంగకుండా, స్వతంత్రంగా వ్యవహరించాలి' ఆయన సీబీఐ అధికారుల సమావేశంలోనే చెప్పారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయడమంటే ప్రతిపక్షాన్ని పటిష్ఠం చేయడం అని కూడా ఆయన మరో సందర్భంలో అన్నారు. కాని అలా జరుగుతోందా? జస్టిస్ రమణ పుస్తకంలో ఇలాంటి కీలక వ్యాఖ్యలు కోకొల్లలుగా ఉన్నాయి. మానవహక్కుల హననం గురించి కూడా ఆయన అనేక సందర్భాల్లో చెప్పారు. న్యాయమూర్తులు పలు

## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం..

# ముగ్గురి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

హయత్‌నగర్: హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి . ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి.

మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ITR-U టాక్స్ ఫారం నోటిపై..

## ఇక తప్పులు సరిచేసుకోవటానికి 4 ఏళ్లు గడువు..

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా ఆదాయపు పన్ను సంస్థ నేడు అప్ డేటెడ్ రిటర్న్ ఫారమ్ ఐటీఆర్-యు ని అధికారికంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. దీని కింద పన్ను చెల్లింపుదారులు గతంలో దాఖలు చేసిన తమ పన్ను ఫారమ్ లో తప్పులు లేదా లోపాలను సరిచేసుకోవటానికి అవకాశం కల్పించబడుతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫైనాన్స్ చట్టం 2025లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా ఇది తీసుకురాబడింది.

గతంలో పన్ను చెల్లింపుదారులు గడచిన 24 నెలల కాలం అంటే రెండేళ్లలో ఫైల్ చేసిన తమ పన్ను రిటర్న్లు మాత్రమే తప్పులు సరిచేసుకోవటానికి అనుమతించబడేవారు. అయితే ప్రస్తుతం కొత్త చట్టంలో తెచ్చిన మార్పుల కింద వారికి ఈ గడువు 48 నెలలకు పొడిగించబడింది. అంటే ఎవరైనా టాక్స్ పేయర్ గడచిన 4 ఏళ్ల కాలానికి చెందిన ఏదైనా తన రిటర్న్ లో ఆదాయం చూపటం మిస్ అయినా లేక తప్పులు చేసినా వాటిని ఐటీఆర్-యు ఫారం కింద మార్పులు చేసి తిరిగి సబ్మిట్ చేయవచ్చు.

ఏఏ కారణాల కింద ITR-U దాఖలు అనుమతిస్తారు..?

గతంలో అసలు రిటర్న్ దాఖలు చేయకపోవటం
ఆదాయాన్ని తప్పుగా చూపటం
ఆదాయాన్ని తప్పుడు విభాగాల కింద పొందుపరచటం
క్యారీ ఫార్వర్డ్ నష్టాల తగ్గింపు
డిప్రీషియేషన్ తక్కువగా చూపటం
115 JB/115JCసెక్షన్ల కింద పన్ను క్రెడిట్ తగ్గింపులు
తప్పుడు టాక్స్ రేటు సెలెక్ట్ చేయటం
రిటర్న్ దాఖలు తర్వాత పొందిన ఆదాయం చూపటం కోసం
రిటర్న్ ఆలస్యానికి పన్ను జరిమానాలు..

అసెస్మెంట్ సంవత్సరం ముగిసిన ఏడాది తర్వాత ఐటీఆర్-యు దాఖలులో పన్ను బకాయి మొత్తంపై 25 శాతం పెనాల్టీ విధించబడుతుంది

12 నెలల నుంచి 24 నెలల కాలానికి ఆదాయంపై రిటర్న్ కి 50 శాతం జరిమానా.

24 నెలల నుంచి 36 నెలల నవీకరించబడిన రిటర్న్ దాఖలుపై 60 శాతం అదనపు పన్ను వర్తింపు.

36 నెలల నుంచి 48 నెలల మధ్య చేసిన దాఖలుపై 70 శాతం అదనపు పన్ను విధించబడుతుంది.

గడచిన మూడేళ్లలో ఇలా తర్వాత నవీకరించిన రిటర్న్లు నుంచి ప్రభుత్వానికి ఏకంగా 8వేల 500 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ కాలంలో దాదాపు 90 లక్షల రిటర్న్లు వచ్చాయి. ప్రస్తుతం గడువు నాలుగేళ్ల వెనకటి రిటర్న్లు కూడా సరిచేసేందుకు అవకాశం కల్పించటంతో ప్రభుత్వ ఖజానాకు ఈ ఆదాయం మరింతగా పెరగవచ్చని తెలుస్తోంది.

# అరేబియన్ సముద్రంలో వాయుగుండం

మొదటిపేజీ తరువాయి

ఎండాకాలమా.. వానాకాలమా.. అర్థం కాని పరిస్థితుల్లోకి మారింది వాతావరణం. మండే ఎండల టైంలో.. వర్షాలు పడుతున్నాయి. ఇప్పుడు మరో బ్రేకింగ్ వెదర్ రిపోర్ట్ వచ్చేసింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడనుంది. ప్రస్తుతం ద్రోణి కొనసాగుతుండగా.. రాబోయే 12 గంటల్లో అది అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. అంటే 2025, మే 21వ తేదీ అర్ధరాత్రికి సముద్రంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది రాబోయే 36 గంటల్లో.. అంటే 2025, మే 22వ తేదీ అర్ధరాత్రికి వాయుగుండంగా మారనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది.

బంగాఖాతంలో ఏర్పడే వాయుగుండం వల్ల రాబోయే ఐదు రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడనున్నాయి. ఇక తెలంగాణలోనూ రాబోయే ఐదు రోజులు.. అంటే మే 26వ తేదీ వరకు వర్షాలు పడనున్నట్లు స్పష్టం చేసింది వెదర్ రిపోర్ట్. ఈ వర్షాలు ఈదురుగాలులతో ఉంటాయని.. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వెల్లడించింది వాతావరణ శాఖ. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ వర్షాలు పడతాయని.. ఇప్పటికే కోదాడ, సూర్యాపేట, హుజూర్ నగర్ ఏరియాల్లో వర్షాలు పడుతున్నట్లు స్పష్టం చేసింది వాతావరణ శాఖ.

తెలంగాణలోని పశ్చిమ, తూర్పు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని.. మొత్తం 15 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని కూడా హెచ్చరించింది వాతావరణ శాఖ. నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్,  నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని ప్రకటించింది వాతావరణ శాఖ.

## కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే

# కేసీఆర్‌కు నోటీసులు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

నల్గొండ: నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్  అన్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు  కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు. చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్, భాజపా ఉమ్మడి నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ప్రజా సమస్యలు గాలికొదిలి ఇలాంటి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. ప్రజాపాలన.. కమీషన్ల పాలనగా మారిందని ఆరోపించారు.

"ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయతీ ఎప్పటికీ ఓడిపోదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు. నల్గొండలో సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. ఇప్పటికీ చర్యల్లేవు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది. రూ.4 వేల పింఛన్ల మాట ఏమైంది" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయింది..

## రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో సీఎం రేవంత్



మొదటిపేజీ తరువాయి

**ఇందిరా గాంధీకి ఉన్న తెగువ మోదీకి లేదు:**

1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు.  దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు.

**గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారు:**

తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు.

పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్  గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్టమొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు.

మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

# మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

మొదటిపేజీ తరువాయి

బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

**నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా**

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

**గణపతి తర్వాత పార్టీ పగ్గాలు**

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

**ఎంటెక్ టు నక్సలిజం**

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్‌ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..**

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

# అన్ని రాజకీయ పార్టీలు యుద్ధం చెయ్యమంటే, చెయ్యలేని ప్రధాని మోడీ

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి ఎస్ బోస్





**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 21 :** సిపిఐ కుత్బుల్లాపూర్ మండల 4 వ మహాసభ షాపూర్ నగర్ లోని ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ లో మండల్ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ మహాసభను బోస్ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ ఈ దేశం స్వతంత్రం కోసం పోరాటం చేసింది భారత కమ్యూనిస్టు పార్టీనేనని, దేశాభక్తులని చెప్పుకునే ఆర్ ఎస్ ఎస్ ఏనాడూ స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదని ఇవ్వాల సిపిఐ పార్టీ గురించి కమ్యూనిజం గురించి మాట్లాడటం తగదని ఈ దేశంలో కమ్యూనిజం రావడం తద్యమని అన్నారు. బీజేపీ వచ్చాక అన్ని పోర్టులను ఆదానికి ఇవ్వడం వల్లే నేడు డ్రగ్స్ విచ్చలవిడిగా దేశంలోకి వస్తున్నాయని,బీజేపీ హిందూ అనే పేరుతో రాజకీయం చేస్తూ ఆ హిందువులనే టాక్స్ ల పేరుతో దోపిడీ చేస్తూ వ్యాపారస్తులకి లాభం చేకూరుస్తున్నాడని,పుల్వమా లాగా పెహల్గం ఉగ్రవదుల దాడిని వాడు కుందాం అనుకుంటే తనకి వ్యతిరేకం అయ్యిందని, బీజేపీ నాయకులు సైనికుల త్యాగాన్ని వక్రీకరిస్తూ అవమానంగా మాట్లాడుతుంటే మోడీ కండించ కపోవడం ఆ నాయకులను ప్రోత్సాహి ంచడమేనని, ఈ మధ్యలో దొరికిన గుడాచారులు బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ కు సంబందించిన వారే ఉన్నారని, వారిని ద్రోహులని బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ వారు ప్రచారం చెయ్యకపోవడం చూస్తుంటే వాళ్ళ సంస్థ లో పనిచేసేవారు దేశాద్రోహులని చెప్పకపోవడం, వాళ్లే దేశాద్రోహులను పెంచుతున్నట్లు అనుకోవాలా అని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలను తగ్గించమని, నిరుద్యాగం గురించి, అవినీతి గురించి మాట్లాడకుండా మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఒకే దేశం ఒకే టాక్స్ అని ప్రచారం చేసిన మోడీ పెట్రోల్ పై కూడా టాక్స్ ను అమలు చెయ్యకపోవడం మోడీ కేవలం నినాదాల వరకే పరిమితం తప్పించి ప్రజలకు సేవ చేయడని, వ్యాపారస్తులకే సేవ చేస్తాడని విమర్శించారు. మోడీ,బీజేపీ కి 37%ప్రజలు మాత్రమే ఓట్లు వేశారని 63%ప్రజలు వ్యతిరేకంగా వేశారని మెజారిటీ ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేస్తె ప్రధాని అయ్యారని కావున ఎన్నికల విధానంలో కూడా మార్పు రావాలని దానికోసం మనం పనిచెయ్యాలని కోరారు.అందరు పోరాటం చేస్తే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ వల్ల కాదని, తెలంగాణ వచ్చాక అవినీతి మితిమిరి పోయిందని,కబ్జాలు పెరిగిపోయాయని,కార్మికుల పై దాడులు పెరిగాయాన్ని, ఉచితల పై మాట్లాడు తున్నారని, కానీ దోపిడీ చేస్తున్న వారిగురించి మాట్లాడట్లేదని,పని కల్పించకుండా మాట్లాడటం తగదని అన్నారు. ఆధాని అంబానీ లకు 6 లక్షల కోట్లు మాపి చెయ్యడం గురించి మాట్లాడాలని, వ్యాపారస్తుల దోపిడీ పై ప్రచారం చెయ్యాలని అన్నారు. అధికారం లో ఉన్న పార్టీల నాయకులు అధికారులను వాడుకొని పనులు చేయిస్తుంటే మరో పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ అధికారులు జైలుకు పోతున్నారని,కావున అధికారులు నిష్పాక్షపాతంగా వ్యవహరించి సమాజాన్ని కాపాడాలని కోరారు. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి కి మహారాష్ట్ర లో అవుమానం జరిగిందని,బీజేపీ హయాంలో అధికారులకు గౌరవమర్యాదలు లేవని అన్నారు సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు మన ప్రాంతంలోనే జరుగుతున్నాయి కాబట్టి సిపిఐ కార్యకర్తలు కదిలి జయప్రదం చెయ్యాల్సిందిగా కోరారు,సిపిఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మండలంలో లక్షల ఎకరాలు వేలాది మంది ప్రజలకు అనేక బస్తిలను ఏర్పాటు చేసిన చరిత్ర ఉందని,అనేక కార్మిక సంఘాల్లో వేలాది మందికి సభ్యత్వం ఉన్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మిక హక్కులను కాపాడటానికి పోరాటం నిర్వహిస్తున్నామని అన్నారు. యువకులు మహిళలు హిందూ అనే పేరుతో రాజకీయాలను దృష్టిలను పెట్టుకొని మోసపోవద్దని ప్రజల కోసం నిత్యం పనిచేసేది కమ్యూనిస్టులేనని కావున కమ్యూనిస్టులను అందరించాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, మండల కార్యవర్గ సభ్యులు హైమావతి,ప్రవీణ్, శ్రీనివాస్,నర్సయ్య, నర్సింహారెడ్డి,దుర్గయ్య, సాధనంద్, భాస్కర్,కృష్ణ, వెంకటేష్,రాములు,సహదేవరెడ్డి,భాస్కర్, బాబు,సత్యవతి,సాయిలు,రవి,సామెల్,శ్రీనివాస్ చారి, వీరాస్వామి, సుంకరెడ్డి, ఇమామ్, భీమేష్, యూసఫ్, కీర్తి,జంబూ, తదితరులు పాల్గొన్నారు..

# కరెంట్ షాక్ తో వ్యక్తిని చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన ఘటికే చిన్నయ్య వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. 29-8-2022 న ఉదయం 6 గంటల సమయంలో చిన్నయ్య స్తంభంపల్లి (వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో గల పొలం వద్ద గడ్డి కుప్పలు తీయడానికి వెళ్ళగా కరెంటు వైర్లు తాగి మరణించడం జరిగింది.మృతుడి భార్య తన భర్త మరణం పట్ల అనుమానం వ్యక్తం చేయగా వెల్లటూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన ఘటికే తిరుపతి మరియు చెట్ల సుధాకర్ లతో చిన్నయ్యకు పలుమార్లు గొడవలు కావడం జరిగింది. ఇదే గొడవను మనసులో పెట్టుకొని చిన్నయ్యను చంపాలని ఉద్దేశంతో సుధాకర్ మరియు తిరుపతి లు పొలంలో కరెంటు వైర్లు అమరిచినట్లు దర్యాప్తులో తేలడం జరిగింది. చిన్నయ్య మృతికి కారణమైన తిరుపతి, సుధాకర్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది కేస్ ను విచారించిన Hon ble Addl.. Sessions Judge జగిత్యాల నారాయణ నిందితుల అయన ఘటికే తిరుపతి మరియు చెట్ల సుధాకర్ లకు జీవిత ఖైదుతో పాటు 12000 రూపాయల ఒక్కరికీ జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ కేసులో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కొర్టులో ప్రవేశ పెట్టి ,ఈ శిక్షలు పడటానిక కృషిచేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం అదేవిధంగా పోలీస్ శాఖ తరఫున నేరపరిశోధన అధికరులైన ధర్మపురి సిఐ లు కోటేశ్వర్ , రమణమూర్తి ,కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి.శ్రీకాంత్, కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** భారతరత్న,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రతినిధులు మాట్లాడుతూ,రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినంగా గుర్తించడంతో పాటు,దేశ భద్రత,శాంతి,సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** హైదరాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ,రెవిన్యూ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల మాజీ జడ్పీటీసీ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూల మురళీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు,వారి వెంట కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ నూకల అభినవ్ రెడ్డి నర్సింహులుపేట ఎంపీపీ,సోసైటి చైర్మన్ సంపేట రాముగౌడ్,కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రాంలాల్ నాయక్,తదితరులు ఉన్నారు.

# డిచ్పల్లి ధర్పల్లి పోలీస్ స్టేషన్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21** పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య రూరల్,డిచ్పల్లి,ధర్పల్లి, పోలీస్ స్టేషన్లను బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, పోలీస్ స్టేషన్లను మొత్తం కలియ 300 పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ల పనితీరును కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకో వల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగు తున్నందున, తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.గంజాయి నిర్మూల నకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవర యిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజే శారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించా రు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా డిచ్పల్లి సీఐ కె. మల్లేష్, ధర్పల్లి సీఐ బి. బిక్షపతి, డిచ్పల్లి ఎస్ఐ ఎండీ. షరీఫ్, ధర్పల్లి ఎస్ఐ రామకృష్ణ, డిచ్పల్లి మహిళా ఎస్ఐ సుహాసిని, ధర్పల్లి ఎస్ఐ ఎల్.రాము, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ అండ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు రెండవ స్థానం, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు ఆరవ స్థానం





## - మొదటి పది స్థానాల్లో జిల్లాకు రెండు స్థానాలు
## - రాష్ట్ర డిజిపి జితేందర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసు అధికారులు
## - ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు..? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. క్యూఆర్ కోడ్, సీఎఫ్సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో 10 పోలీస్ స్టేషన్ లు ఎంపిక కాగా జగిత్యాల జిల్లా ను%శీ%డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేడిపల్లి ఎస్.ఐ శ్యామ్ రాజ్(రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం),ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ (రాష్ట్ర స్థాయిలో ఆరవ స్థానం ) వచ్చి ఉత్తమ పోలీస్ స్టేషన్ లుగా ఎంపిక కావడం జరిగింది.బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నందు పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. జిల్లా పోలీసు శాఖకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు తమ కృషి, నిష్ట, మరియు సమర్ధతతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

# గునిగంటి బుచ్చయ్య గౌడ్ కుటుంబానికి పరామర్శ



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండంరా జుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణిగంటి రాజన్న,సిపిఎం నాయకు లు మోహన్,కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షుడు కమలాకర్,బి ఆర్ ఎస్ నాయకులు జగన్ ల తండ్రి బుచ్చయ్య ఇటీవల ఆనారోగ్యంతో స్వర్గస్తులైనందున గుండం రాజుపల్లిలోని వారి స్వగృహంలో బుచ్చయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు ఇల్లందు శాసన సభ్యులు,కోరం కనకయ్య,కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్, టి యూడబ్ల్యూజే ఐజేయు,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్
ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,మాజీ మహబూబాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్ ఫరీద్,డి ఎస్ఎఫ్ఐ నాయ కులు శాంతి కుమార్, సాయి కుమా ర్, సూర్య ప్రకాష్, శ్రీకాంత్, శివ వర్మ , వినయ్, తరుణ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## - సీఎం సహాయ నిది ద్వారా 65 మందికి 27,51,200/- రూపాల విలువ గల చెక్కులు
## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** సీఎం అర్య చెక్కుల పంపిణీ కార్యక్రమం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిది ద్వారా 65 మందికి 27,51,200 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే సెక్రటేరియ ట్ కి పంపించి చెక్కుల జారీ విషయంలో జాప్యం లేకుండా చూడటం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాధితు లకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుం దని అన్నారు. భాదితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేల చర్యలు తీసుకోవాలని సూచించారు.గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరా లు గడిచిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
గురువారం , మే 22 ,2025

# రాజీవ్ గాంధీ దూరదృష్టి గల నాయకుడు

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు నరేష్**

**పినపాక (మన వెలుగు) మే 21 :** మొండికుంట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించారు ముందుగా నెల్లిపాక పిఎసిఎస్ అధ్యక్షుడు తుక్కని మధుసూదన్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కమటం నరేష్ పూలమాలలు వేసి నివాళులర్పిం చారు అనంతరం మొండికుంట గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి మాజీ ఎంపిటిసి కమటం నరేష్



మాట్లాడుతూ..భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 1984 మరియు 1989 మధ్య కాలంలో ఆయనను ప్రధానిగా నియమించిన సమయంలో, 1991లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడు లోని శ్రీపెరంబుదూర్‌లో ఎల్. టి.టి.ఈ కార్యకర్తలు ఆయనను హత్య చేశారని కంప్యూటర్ మరి యు టెలికమ్యూనికేషన్ విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ సాధికా రత, రాజకీయాల్లో యువత భాగ స్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి విశిష్టమైన, చారిత్రక మరియు మరపురాని పనులు రాజీవ్ గాంధీ జీ చేశారు అని అతి చిన్న వయసు ప్రధానమంత్రిగా, తన దార్శనికత మరియు దృఢ సంకల్పంతో, దేశ అభివృద్ధికి కొత్త ఊపు, దిశ మరి యు శక్తిని అందించారని మా రాజీ వ్ గాంధీ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల నాయ కులు కందిమల్ల రామిరెడ్డి , కందల వెంకటరెడ్డి, తూము రాఘవులు, వీరమాచినేని రాజా,బిక్కసాని సత్యం, గుర్రం చెన్నయ్య,ఆవుల రవి,కొప్పుల శ్రీనివాసరెడ్డి,తోట నాగయ్య ,నాగులు మరియు ముక్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన తహశీల్దారుగా రాజారావు బాధ్యతలు



**పినపాక (మన వెలుగు) మే 21 :** మండలం నూతన తహశీల్దారుగా రాజారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో గుండాల మండల తహశీల్దారు గా పని చేస్తున్న ఆయన విధుల్లో భాగంగా అశ్వాపురం మండల తహశీల్దారు గా నియమితులయ్యారు. రెవిన్యూ సమస్యలను వేగవంతంగా పరి ష్కారం చేస్తానని ఆయన విలేకరు లకు తెలిపారు.బాధ్యతలు చేపట్టిన ఆయనకు అశ్వాపురం రెవిన్యూ కార్యాలయం సిబ్బంది, శుభాకాంక్ష లు తెలిపారు.

## ఓ ప్రభుత్వమా మాపై కక్ష సాధింపు చర్య మానేయండి

**బిల్లులు చెల్లించండి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు ఇప్పటికే అనేకమంది సర్పంచులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు ఇచ్చిన డబ్బులు చెల్లించినందుకు వారితో వేధింపులు భరించలేక అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు కొంతమంది సర్పంచులు మరణించడం జరిగింది ఇంకా సర్పంచుల కుటుంబాలు అప్పుల బాధతో చిన్న బిన్నమవుతున్నవి కావున సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుచున్నాననీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య మెడబోయిన గణేష్ పద్మా రరెడ్డి బీరప్ప రవి పాల్గొన్నారు

## టీకాలు మిస్సైన పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ బీ. రాజశ్రీ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు గల టీకాలు మిస్సైన లేదా డ్రాప్ అవుట్ అయిన పిల్లల కోసం మే 21 నుంచి 28 వరకు ప్రత్యేక "క్యాచ్-అప్ క్యాంపెయిన్" నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బీ. రాజశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నవజాత శిశువుల నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లల వరకూ టీకాలు అందించనున్నారు. ఈ మేరకు మునుపటి టీకా చరిత్ర ఆధారంగా జిల్లాలో టీకాలు తీసుకోని పిల్లలను గుర్తించి సర్వే నిర్వహించారు.అర్హులైన గర్భిణీలు 409 మంది 1 సంవత్సరంలోపు పిల్లలు: 1709 మంది 1-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలు 224 మంది మొత్తం పిల్లలు టీకాల కోసం గుర్తించబడినవారు: 2569 మంది ఈ పిల్లల కోసం జిల్లాలో 705 టీకాల శిబిరాలు, అలాగే హైరిస్క్ ఏరియాల్లో 12 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆశా వర్కర్లు పిల్లలను టీకా కేంద్రాలకు తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటారు. ఏఎన్ఎంలు టీకాలు వేయనున్నారు. పర్యవేక్షణ బాధ్యతలు జిల్లా వైద్యా అధికారు లు, ఉప వైద్యాధికారులు, వ్యాధి నిరోధక



టీకాల అధికారి డాక్టర్ అశోక్ భుజాన వేసుకుంటారు. తమ పిల్లలు ఏవైనా టీకాలు మిస్ అయినట్లు తల్లిదండ్రులు భావిస్తే, సమీప టీకా శిబిరానికి తీసుకెళ్లి తప్పనిసరిగా టీకాలు వేయించుకో వాలని, ఇది వారి ఆరోగ్య భవిష్య త్తు కోసం ఎంతో అవసరమని డాక్టర్ రాజశ్రీ కోరారు.

## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘన నివాళి

**- రాజీవ్ గాంధీ సేవలను కొనియాడిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశంలోని నిరుపేదల కోసం ఎంతో కృషి చేశారని రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు.. ఆయన ఆశయాలను ప్రతి నాయకులు, కార్యకర్త లు స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దేశంలో టెక్నాలజీని పెంపొందించడంతోపాటు, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి ప్రపంచం దృష్టిలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మాజీ నరేష్ , కాంగ్రెస్ నాయకులు వాసు బాబు, ధర్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **జూన్ 2 నాటికి రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు**
- **కాల్వ మరమ్మత్తు, చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలి**
- **గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ




సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చిన్న నీటిపారుదలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు పనులు గుర్తించి చేపట్టాలని, కాలువలలో నీటి ప్రవాహకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండింగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన పంచాయతీ కార్యదర్శి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** గొట్టుముక్కల గ్రామంలో ఇంటి నిర్మాణానికి అనుమతులు విషయంలో లంచం తీసుకుంటూ గ్రామపంచాయతీ కార్యదర్శి ఏసీబీకి చిక్కారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గొట్టుముక్కల గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్ రూ. 18000 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలోని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది



## Cmrf చెక్కులను పంపిణి చేసిన కార్పొరేటర్ CN రెడ్డి



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ రిజ్వానా సుల్తానా 60 వేలు, శ్రీరామ్ నగర్ కు చెందిన షైక్ సల్మాన్ 60 వేలు, వెంగల్ రావ్ డివిజన్ కు చెందిన మలిక బాను 60 వేలు మరియు మహాత్మా నగర్ కు చెందిన రాములు కి LOC 2లక్షల 50వేలు సంబందించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను బుధవారం రోజున రహమత్ నగర్ కార్పొరేట్ కార్యాలయంలో కార్పొరేటర్ CN రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం అన్నారు...

ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## అన్ని సౌకర్యాలతో కూరగాయల మార్కెట్ పనులు ప్రారంభం...

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తా వద్ద గల కూరగాయల మార్కెట్ ను అన్ని సౌకర్యాలతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.బుధవారం రోజున ఉదయం జెండా చౌరస్తా వద్ద గల కూరగాయల మార్కెట్ ను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు మున్సిపల్



అధికారులు అలాగే హెూల్ సెల్ మరియు రిటైల్ దుకాణ యజమానులతో సమావేశమై పనులకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించడం జరిగింది. అనంతరం మార్కెట్ మొత్తం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు స్థానిక నాయకులతో కలిసి కలియ తిరిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..నాలుగు కోట్ల ఇరవై లక్షల రూపాయలతో నూతన కూరగాయల మార్కెట్ నిర్మించడం జరుగుతుంది అని కూరగాయల మార్కెట్ లోని హెూల్ సెల్, రిటైల్, మటన్, చికెన్ మరియు చేపల వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నూతన అన్ని సౌకర్యాలతో నూతన మార్కెట్ నిర్మిస్తామని అందుకు సంబంధించిన టెండర్ కూడా 15 నుండి 20 రోజులోపల పిలవడం జరుగుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు వినయ్, కిరణ్, మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రదీప్ కుమార్ సస్పెన్షన్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 21 :** నిజామాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రదీప్ కుమార్ సస్పెన్షన్కు గురయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 15న బాధిత కుటుంబ సభ్యులు కలెక్టరేట్లో




చనిపోయిన ఏవో ఫొటోతో నిరసన వ్యక్తం చేశారు.విచారణ చేపట్టి ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు.

# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

## కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల



మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.



## హరిహర వీరమల్లు నుంచి మరో పాట

## అసుర హననం అంటూ..పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.



# అనుష్క ఘాటీకి వరుస

## అవాంతరాలు

విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటటంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

## సత్యాగ్రహి ఆగిపోవడానికి పలు కారణాలు

### నిర్మాత ఎఎం రత్నం వెల్లడి

ప్రస్తుతం పవన్ కల్యాణ్ లైనప్ లో 'ఓజీ', 'ఉస్తాద్ భగత్ సింగ్' లతో పాటు, 'హరిహర వీరమల్లు' సినిమాలున్నాయి. ఇందులో జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుంది. కాగా పార్ట్-1 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ థర్డ్ సింగిల్ అసుర హననం లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఒక యోధుడు పైకి వస్తాడు. ఒక వారసత్వం ప్రారంభమవుతుంది. ధర్మం కోసం యుద్ధం ప్రారంభం కానుంది.. అంటూ విడుదల చేసిన ఈ పాట గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఇందులో భాగంగా ఈ మూవీ నిర్మాత ఏఎమ్ రత్నం మాట్లాడుతూ.. గతంలో పవన్ తో అనుకున్న'సత్యాగ్రహి' సినిమా ఆగిపోవడానికి గల కారణం తెలిపారు. పవన్ కళ్యాన్ కెరీర్ లో చాలా సినిమాలు సెట్స్ మీదకు వెళ్లి ఆగిపోయాయి. అందులో 'సత్యాగ్రహి' కూడా ఒకటి. ఏఎమ్ రత్నం నిర్మాణ సారథ్యంలో ఘనంగా ఈ సినిమా ప్రారంభమైనప్పటి ఏమైందో తెలియదు కానీ అనూహ్యంగా సినిమా ఆగిపోయింది. ఆ తర్వాత మళ్లీ అదే ఏఏమ్ రత్నం తో పవన్ 'బంగారం' సినిమా తీశాడు. అయితే తాజాగా 'హరిహర వీరమల్లు' పాట రిలీజ్ ఈవెంట్ లో ఏఏమ్ రత్నం మాట్లాడుతూ 'నిజానికి సత్యాగ్రహి సినిమాను పవన్ చాలా ఇష్టంగా ప్రారంభించారు. కానీ పలు కారణాల వల్ల క్యాన్సిల్ అయిపోయింది' అని క్లారిటీ ఇచ్చారు రత్నం.

# జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

## ఆగస్టులో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం



కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక..ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.



# అవకాశాలు రాకుండా తొక్కేశారు

## దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఝాన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.